క్లుప్తంగా

5 నుంచి గోపాలపురంలో గ్రామదేవత ఉత్సవాలు

మందస: మూలిపాడు పంచాయతీ పరిధి గోపాలపురం, శ్రీనివాసపురం గ్రామాల్లో ఈ నెల ఐదు నుంచి ఏడో తేదీ వరకు రౌతుపోలమ్మ గ్రామదేవత ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు సర్పంచ్ గుసిరి వెంకటరావు, పూజా కమిటీ ప్రతినిధులు మంగళవారం తెలిపారు. విగ్రహ ప్రతిష్టపన, ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మి, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు.

ప్రజా గ్రంథాలయానికి కంప్యూటర్ వితరణ



కంప్యూటరును అందజేస్తున్న దృశ్యం

పలాస: నీలావతి గ్రామంలో ఉద్దానం ప్రాంత విద్యాభివృద్ధి వేదిక నిర్మించిన గ్రంథాలయానికి కాశీబుగ్గకు చెందిన శ్రీగురుకుల విద్యాలయం అధినేత కింతల కృష్ణమూర్తి, అతని కుమారుడు కింతల అశోక్‌వర్ధన్‌లు కంప్యూటరును మంగళవారం అందజేశారు. విద్యార్థులు, నిరుద్యోగులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అకడమిక్ సెల్ కన్వీనరు పి.బాలరాజు, పి.శేష గిరిరావు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ ఏఈ బదిలీ

కోటబొమ్మాళి: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ బీవీ సురేష్‌కు శ్రీకాకుళం రూరల్ సబ్‌స్టేషన్‌కు బదిలీ అయింది. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా విద్యుత్‌శాఖ సూపరింటిండెంట్ ఇంజినీర్ దైవప్రసాద్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. కాగా సురేష్ స్థానంలో ఇంతవరకూ ఎవరినీ నియమించలేదు.

ఆస్పత్రికి వెళ్లి..పింఛన్ అందజేసి..



భారతమ్మకు పింఛను డబ్బులు అందజేస్తున్న విజయ్

పలాస: బొడ్డపాడు కాలనీకి చెందిన బడకల భారతమ్మ అనారోగ్యంతో కాశీబుగ్గలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నెలకు మంజూరైన వింతంతు పింఛన్ డబ్బులను వలంటీర్ పత్తిరి విజయ్ మంగళవారం ఆస్పత్రికి వెళ్లి భారతమ్మకు అందజేశారు. వలంటీర్‌ను గ్రామస్తులు అభినందించారు.

సిమెంటు బల్లలు ఏర్పాటు



సిద్ధంగా ఉన్న సిమెంటు బల్లలు

కంచిలి: మండలంలోని ఎస్.ఆర్.సి.పురం గ్రామ పంచాయతీలో ప్రజల సౌకర్యార్థం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు డొక్కరి బలరాం తన సొంత నిధులు రూ. 25 వేలతో సిమెంటు బల్లలను ఏర్పాటు చేశారు. వీటిని ఐదు చోట్ల అమర్చనున్నట్టు మంగళవారం తెలిపారు.

15 మందికి పెళ్లి కానుకలు పంపిణీ



పెళ్లి కానుకల కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కంచిలి: మండల కేంద్రం కంచిలికి చెందిన జగదీష్ పట్నాయక్ తన తల్లి దివంగత క్రిష్ణవేణి జ్ఞాపకార్థం 15 మంది నూతన వధువులకు 'పెళ్లి కానుక' కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక కంచమ్మతల్లి ఆలయం ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. కానుక కిట్లలో రూ. పది వేల చొప్పున నగదు, చీర, సారె సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

యువతిని ఇంటికి చేర్చిన పోలీసులు

ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడ వంతెన ఫుట్‌పాత్ పక్కన రక్షణ గోడపై ప్రమాదకరంగా కూర్చున్న శ్రీకాకుళం నగరానికి చెందిన యువతికి పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఒకటో పట్టణ హెడ్ కానిస్టేబుల్ బొమ్మాళి రవికుమార్ యువతి నిర్లక్ష్యంగా కూర్చున్నందుకు ప్రశ్నించారు. పూర్తి వివరాలు తెలుసుకుని ఇంటికి చేర్చారు.

ఆధ్యాత్మిక శోభ



ఇచ్ఛాపురం: అమ్మవారి తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం

పల్లెల్లో ఆధ్యాత్మిక శోభ నెలకుంది. అమ్మవార్ల సంబరాలు, ఆలయ ప్రతిష్టలు జోరుగా జరుగుతుండడంతో పల్లెలన్నీ సందడిగా కనిపిస్తున్నాయి. భజంత్రీల మోత, బాణసంచా కాల్పుల మధ్య ఉత్సవ విగ్రహాల ఊరేగింపులు వీధివీధినా దర్శనమిస్తున్నాయి. భక్తులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

వైభవంగా అమ్మవారి తిరువీధి

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా అమ్మవారికి ఉత్సవ మండపం వద్ద మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి తిరువీధి జరిగింది. ఉత్సవ మండపం నుంచి డబ్బూరివీధి గుండా దాసన్నపేట కూడలి వద్దకు తీసుకెళ్లి భక్తుల దర్శనార్థం నాలుగు రోడ్ల కూడలిలో ఉంచారు. అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఉద్దానంలో ఉత్సవ శోభ

కవిటి: మండలంలోని వివిధ గ్రామాలు గ్రామదేవతల పండుగలతో కళకళలాడుతున్నాయి. ఇందులో భాగంగా ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం.. కవిటిలో వెలసిన చింతామణి అమ్మవారికి 20 గ్రామాలకు చెందిన భక్తులు మొక్కులుతీర్చే క్రమంలో మంగళవారం సంబరాలు చేశారు. సీహెచ్‌కపాసుకుద్దిలో తోటమ్మ అమ్మవారి ఉత్సవాలు ముగిశాయి. ఇద్దివానిపాలెంలో పెద్దమ్మ తల్లి అమ్మవారు ఉత్సవాలు మంగళవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి.

గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు

టెక్కలి: టెక్కలి పట్టణంలోని కిల్లి పోలమ్మతల్లి అమ్మవారికి భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు వీధుల నుంచి భక్తులంతా భారీగా తరలివెళ్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించి ముర్రాటలతో చల్లదనం చేశారు. దీంతో అమ్మవారి ఆలయం పరిసరాల్లో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

ఘనంగా ముత్యాలమ్మ సంబరం

ఇచ్ఛాపురంరూరల్: కేసుపురం గ్రామదేవత ముత్యాలమ్మ సంబరం మంగళవారం ఘనంగా జరిగింది. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా సూరి జయరామ్ నిర్వహించిన సంబరంలో అమ్మవారిని మేళతాళాలు, కాళికా వేషధారణతో ఊరేగించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



కవిటి:చింతామణి అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం



టెక్కలి: కిల్లిపోలమ్మకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



ఇచ్ఛాపురంరూరల్: ముత్యాలమ్మను ఊరేగిస్తున్న దృశ్యం

సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరం ప్రారంభం



శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



పలాస:మాట్లాడుతున్న హెచ్‌ఎం వైకుంఠరావు

మందస: మందస పట్టణంలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సాఫ్ట్‌బాల్ వేసవి శిక్షణ శిబిరం మంగళవారం ప్రారంభమైంది. సాఫ్ట్‌బాల్ జాతీయ క్రీడాకారుడు సిద్ధార్థ మహరణ ఆధ్వర్యంలో శిబిరం నెల రోజుల కొనసాగుతోంది. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ (శ్రీకాకుళం), జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సహకారంతో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్టు సిద్ధార్థ తెలిపారు. ఉదయం ఆరు నుంచి ఎనిమిది వరకు, సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణపై ఆసక్తి ఉన్నవారు 63054 54227 ఫోన్ నంబరుకు సంప్రదించాలని సూచించారు. జనన ధ్రువపత్రం, ఆధార్ జిరాక్స్ కాపీలతో పాటు రెండు పాస్‌ఫోటోలను కూడా తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పీడీ రవికుమార్ మహంతి పాల్గొన్నారు.

శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పలాస: వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొర్ల వైకుంఠరావు అన్నారు. పాఠశాల క్రీడా మైదానంలో నెల రోజులు పాటు నిర్వహించనున్న అథ్లెటిక్స్‌లో శిక్షణ శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. మూడు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు చెల్లూరు పద్మలోచన శిక్షణ ఇస్తారన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో శిక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద జామి రామారావు, చెల్లూరు పద్మలోచన, ఎస్వీ రమణారావు పాల్గొన్నారు.

పట్టాభిరాముడుకి ఎమ్మెల్సీ పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ రామారావు

కవిటి: కవిటిలోని పట్టాభి రామాలయంలో దివ్య తిరుక్కల్యాణ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా స్వామివారిని ఎమ్మెల్సీ నర్తు రామారావు మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మపురానికి చెందిన వేదపండితులు అనంతాచార్యుల పర్యవేక్షణలో ఆలయ ధర్మకర్తలు బెందాళం కామరాజు, నారాయణమూర్తి సోదరుల దంపతులచే విశేష పూజలు జరిగాయి.

ఆస్పత్రికి ఫ్యాన్ల వితరణ



ఫ్యాన్లను అందజేస్తున్న శివానందం

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి ప్రముఖ వ్యాపారవేత్త పెంట శివానందం ఐదు సీలింగ్ ఫ్యాన్లను వితరణ చేశారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్ అభ్యర్థన మేరకు సమకూర్చిన ఫ్యాన్లను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అగ్గున మేఘన, సీహెచ్‌సీ చైర్మన్ డి.భవానీశంకర్, మూడో వార్డు నాయకుడు సవర సోమేశ్వరరావు, వైద్యులు అశ్విని, శ్రీదేవి, కూర్మారావు, గీతారాణి, హెడ్ నర్స్ ఇందుమతి, కౌన్సిలర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

లింగుపురంలో ఆలయ ప్రతిష్ట



పూజలు చేస్తున్న తిలక్ తదితరులు

నందిగాం: హర్షబడ పంచాయతీ సవర లింగుపురంలో నూతనంగా నిర్మించిన పోతురాజు పోలమ్మతల్లి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా విశేష పూజలు, విగ్రహాల ఊరేగింపు, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట తదితర కార్యక్రమాలు చేపట్టారు. కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, చిన్ని జోగారావు, తమిరె రాజు, రేగల కూర్మారావు, నందిగాం మహేష్‌లు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

వైద్యం కోసం ఆర్థిక సాయం

వజ్రపుకొత్తూరు:

సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న పలాసకు చెందిన కె.అశ్విన్‌కు పూండికి చెందిన యువతరం సేవా సమితి అండగా నిలిచింది. వైద్యం కోసం 15 వేల రూపాయలను మంగళవారం అందజేసి ఆదర్శంగా నిలిచారు. అశ్విన్ కొంతకాలంగా సికిల్‌సెల్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఇప్పటికే లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వైద్యం అందించినప్పటికీ వ్యాధి నయం కాలేదు. మరో రెండు వారాలు చికిత్సతోపాటు మందులు అందిచాల్సి ఉంది. అశ్విన్ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్టు తెలుసుకున్న యువతరం సేవా సమితి సభ్యులు తమవంతు సాయం చేశారు. కార్యక్రమంలో యువతరం సేవా సమితి అధ్యక్షుడు చింత మురళి, అన్నెపు లక్ష్మణ్‌రావు, జి.సునీల్, కె.రేవతీపతి, ఎం.వెంకట్, టి.శ్రీదేవి, అమృత ఉన్నారు.



సాయం అందజేస్తున్న సేవా సమితి ప్రతినిధులు

ఏఎంసీ కార్యవర్గం నియామకం



ఏఎంసీ కార్యవర్గాన్ని అభినందిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తదితరులు

- చైర్‌పర్సన్‌గా చెంచమ్మ
- నియామక పత్రాలు అందించిన ఎమ్మెల్సీ దువ్వాడ

టెక్కలి:

కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ఖరారైంది. చైర్‌పర్సన్‌గా సంతబొమ్మాళి మండలం మేఘవరం గ్రామానికి చెందిన పరపటి చెంచమ్మ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాత్రి టెక్కలి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ చేతుల మీదుగా చైర్మన్, వైస్ చైర్మన్, డైరక్టర్లు నియామక పత్రాలను అందుకున్నారు. వైస్ చైర్మన్‌గా బొడ్డు వెంకటరమణ, డైరెక్టర్లుగా మెట్ట శాంతారావు, మెండ కల్యాణి, తిప్పాన ఆదినారాయణరెడ్డి, సూరాడ సుహాసిని, కోళ్ల లక్ష్మి, కుర్మాన నాగరత్నం, మోడి భాస్కర్‌రెడ్డి, కణితి గిరిబాబు, కొల్లి మణమ్మ, మందాకిని సాబతో, మెయ్యి శాంతికుమారి, బమ్మిడి అనంతసాయి, మంగపేట కుమారిని నియమించారు. నూతన పాలకవర్గాన్ని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అభినందించారు. అలాగే తమపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ఏఎంసీ నూతన కమిటీ ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు యర్ర చక్రవర్తి, బి.మోహన్‌రెడ్డి, ఎస్.భీమారావు, పి.మీనకేతనరెడ్డి, ఎస్.సాబతో, ఎం.శివరావు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటూ.. సంక్షేమాన్ని వివరిస్తూ..

- 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



బలరాంపురంలో సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: ప్రజా సమస్యలు తెలుసుకుంటూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమాన్ని వివరిస్తూ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని బలరాంపురం, చుట్టుగుండం గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఉదయం కిష్టుపురం సచివాలయం పరిధిలోని బలరాంపురం, సాయంత్రం చీపుర్లపాడు సచివాలయ పరిధిలోని చుట్టుగుండం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని చేరువచేసే దిశగా ప్రభుత్వ పరిపాలన సాగుతోందన్నారు. ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని వివరించడంతోపాటు చేకూరిన లబ్ధిని తెలియజేసి..బ్రోచర్లను అందజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయాని అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సిఫార్సు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల కోఆప్షన్ సభ్యుడు రంజాన్ రాజూబాయ్, సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్‌లు బొడ్డు వెంకటరమణ, నేతింటి అప్పలస్వామి, నూక సత్యరాజ్, సనపల క్రిష్ణమూర్తి, పూజారి లక్ష్మణరావు, సుంకరి జనార్దన, రెడ్డి లక్ష్మణ, బమ్మిడి శ్రీనివాస్, అక్కురాడ సురేష్, ఎంపీటీసీ సభ్యుడు బొడ్డు చెంచునాయుడు, బొడ్డు అప్పన్న, పిట్ట లచ్చుమయ్య, హనుమంతు దాలయ్య, సైన రామక్రిష్ణ పాల్గొన్నారు.

ఖరీఫ్‌లో ప్రతీ ఎకరాకు సాగునీరు



ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామారావు

ఇచ్ఛాపురంరూరల్: కేసుపురం న్యూగ్రోయిన్ ద్వారా ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడమే ధ్యేయంగా గ్రోయిన్ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈదుపురం బాహుదానది వద్ద జరుగుతున్న కేసుపురం న్యూగ్రోయిన్ పనులను మంగళవారం ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. తిత్లీ తుఫాన్‌కు కూలిన గ్రోయిన్‌ను పునరుద్ధరించకుండా గత టీడీపీ ప్రభుత్వం తాత్సారం చేసిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయమ్మ చొరవతో జిల్లా కలెక్టర్ రూ. 28 లక్షలు మంజూరు చేయడంతో పనులు జోరుగా జరుగుతున్నాయన్నారు. పనులు నాణ్యతతో జరగాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఇరిగేషన్ ఎస్‌ఈ పి.సుధాకర్‌రావు, డీఈ ఎ.రమేష్, జేఈ మధుసూదన పాణిగ్రాహి, సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు ఉన్నారు.

రూ.2 లక్షల సీఎం సహాయనిధి చెక్కు అందజేత



చెక్ అందజేస్తున్న మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ నర్సిపురం గ్రామానికి చెందిన చాప హరికృష్ణ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. దీంతో వారి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రెండు లక్షల రూపాయలు మంజూరైంది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును మృతుని తల్లి ఆదిలక్ష్మికి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కౌన్సిలర్ పిచ్చుక అజయ్, గుజ్జు జోగారావు, సనపల సింహాచలం, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, నీలాపు నారాయణ, ప్రసన్న పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సోంపేట: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని వ్యవసాయాధికారులు సూచించారు. బెంకిలి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ మంగళవారం ర్యాలీ నిర్వహించారు. సేంద్రియ విధానంలో సాగుచేసే పంటలతో ఆరోగ్యమైన ఆహారం లభించడంతో పాటు భూమి సారవంతంగా తయారవుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో నవధాన్యాలు సాగు ప్రయోజనాలు వివరించారు.కార్యక్రమంలో సర్పంచ్ పిరియా దేవిక, మండల యాంకర్ కుమారి, సిబ్బంది సుజాత, పవన్, తులసయ్య, కుమారి, కామరాజు పాల్గొన్నారు.

విశ్వనాథం ఆదర్శనీయుడు



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

వజ్రపుకొత్తూరు: మాజీ ఎంపీ కణితి విశ్వనాథం సేవలు ఆదర్శనీయమని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు అన్నారు. విద్య, వైద్య, సేవా రంగాల్లో ఆయన చేసిన కృషి మరువలేమన్నారు. పూండి-గోవిందపురం పంచాయతీ కార్యాలయంలో విశ్వనాథం సంతాప సభ సర్పంచ్ పాలిన రమ్య అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఆయన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు పాలిన ఉమామహేశ్వరరావు, కణితి వెంకటభగవాన్, చాప కారువాడు మాస్టార్, ఎ.క్రిష్టారావు, పైల గంగాధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

సబ్సిడీపై వ్యవసాయ డ్రోన్లు

శ్రీకాకుళం రూరల్:

మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన శ్రీకాకుళం రూరల్ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అంబటి నిర్మల అధ్యక్షతన సజావుగా సాగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి ఉషాకుమారి మాట్లాడుతూ ఖరీఫ్‌కు సంబంధించి ఎరువులు నిల్వ చేసేందుకు గొడౌన్‌లు కావాలని, వాటికి రైతులు సహకరించాలని కోరారు. రైతు భరోసా కేంద్రంలో ఎరువులు నిల్వ చేస్తే ఆర్బీకే యంత్రాలు దెబ్బతింటాయని, ప్రధాన కేంద్రాల్లో ఎరువులు దాచేందుకు గోదాములు కావాలన్నారు. పంట పొలాల్లో డ్రోన్‌ల ద్వారా పురుగుల మందు చల్లేందుకు సబ్సిడీపై డ్రోన్‌లు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పశుసంవర్థక అధికారి దిలీప్ మాట్లాడుతూ పశువులన్నింటికీ డీవార్మింగ్ చేస్తున్నట్లు చెప్పారు. శ్రీకాకుళం మండలానికి అత్యవసర సేవల నిమిత్తం అంబులెన్స్ మంజూరైందన్నారు. ఎంఈఓ జి.కృష్ణారావు మాట్లాడుతూ జూన్‌లో పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి రెండోవిడత నాడు-నేడు పనులు పూర్తి చేస్తామన్నారు. గృహనిర్మాణశాఖ అధికారి మాట్లాడుతూ మండలంలో 2095 జగనన్న ఇళ్లకు గాను 714 పూర్తిస్థాయిలో నిర్మాణమైనట్లు తెలిపారు. సానివాడలో బీసీ కాలనీకి నీరు అందడం లేదని ఎంపీటీసీ రుప్ప అప్పలసూరి ఫిర్యాదు చేయగా, కుందువానిపేట సర్పంచ్ సూర్యం మాట్లాడుతూ హుద్‌హుద్ ఇల్లు కట్టి చాలా రోజులైనా ఇప్పటికీ ఏ ఒక్కరికీ ఇల్లు అందించలేదన్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ రాధామాధవి మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకానికి దరఖాస్తులు తీసుకుంటున్నామని, ఇంతవరకూ శ్రీకాకుళం రూరల్ మండలానికి 585 దరఖాస్తులు ఆన్‌లైన్ చేశామని వివరించారు. ఇంకా అర్హులు ఉంటే పీఓ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయవచ్చని చెప్పారు. సమావేశంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ రుప్పదివ్య, ఎంపీడీఓ రఘు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మొదలవలస చిరంజీవి అధ్యక్షతన మంగళవారం జరిగింది. మండల పరిషత్ నిధులు రూ.20 లక్షలతో మండల పరిషత్ కార్యాలయం నుంచి జాతీయ రహదారి వరకు సిమ్మెంటు రోడ్డు నిర్మాణం, రూ. 5 లక్షలతో డీపీకేర్స్ భవనం, 15వ ఆర్థిక సంఘం నుంచి 15 గ్రామాల్లో రూ.61 లక్షలతో 39 సీసీ రోడ్లు నిర్మించేందుకు 15 మంది ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం పలు సమస్యలపై సభ్యులు ప్రశించగా అధికారులు సమాధానం చెప్పారు. ఉపాధి హామీ పనులకు గరిష్ట వేతనం వచ్చేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో తాగునీటి కల్పనకు జలజీవన్ మిషన్ పనులు సత్వరం చేపట్టాలని, నారాయణపురం ఆయకట్టుకు సంబంధించి శివారు భూములకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, అల్లినగరం, అరిణాం అక్కివలస, కేశవరావుపేట ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి లో ఓల్టేజీ సమస్య పరిష్కరించాలని, జగనన్న, వైఎస్సార్ కాలనీల్లో ఇళ్లు నిర్మాణ లబ్ధిదారులకు సకాలంలో జియో ట్యాగింగ్ చేసి బిల్లులు చెల్లించాలని సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కుమార్ పట్నాయక్, తహశీల్దార్ టి.సత్యనారాయణ, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు మాడుగుల మురళీధర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.